# 10

# నీవు సహాయకరంగా ఉన్నావా లేక ఆటంకకరంగా ఉన్నావా?

రెండు రకాల క్రైస్తవులు ఉన్నారు: సంఘానికి సహాయకంగా ఉన్నవారు, ఆటంకకరంగా ఉన్నవారు. నీవు ఎవరివి? 3 యోహానులో మనం ఈ రెండు రకాల ఉదాహరణలను కనుగొంటాం.

3 యోహాను ఒక పత్రిక. ఎలాగైతేనేం, యిది యితర పత్రికలకంటే వేరుగా ఉంటుంది, అంటే వేదాంతపరమైన సాహిత్యములు, ఉత్తరాల రూపంలో వ్రాయబడిన రోమా, ఎఫెసీ, మరియు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలకంటె వేరుగా ఉంది. యిక్కడ "యేసు" మరియు "క్రీస్తు" అనే మాటలు ఈ చిన్న పత్రికలో కనబడవు. కాని "ఈ నామము" అనే మాటవలన ప్రభువైన యేసును సూచిస్తున్నది. "యేసు" అనే నామము ద్వారానే మనం రక్షించబడగలము. ఆ నామము అన్ని నామములకంటె పై నామము, ఆయన నామమున ప్రతి మోకాలు వంగవలెను (అపొస్తలుల కార్యములు 4:12; ఫిలిప్పీయులకు 2:9, 10).

3 యోహాను చాలా వ్యక్తిగతమైన పత్రిక,[1] ఒక వ్యక్తి హృదయమునుండి మరో వ్యక్తి హృదయముతో మాట్లాడినట్లున్నది. ఇది వ్యక్తిగత ఉత్తరం వలె యిది అటు రచయిత యిటు చదువరుల మనస్సులను జీవితాలను తాకుచున్నది. ఈ పత్రిక రచయిత మరియు దాన్ని చదివే వ్యక్తి యొక్క అంతేగాక ఈ సంఘ నాటకంలో అనేక పాత్రలు, పాత్రధారులతో ఎంతో సన్నిహిత వాతావరణం మొదటి శతాబ్దపు చివరి భాగంలో మనకు లభిస్తుంది.[2] యిక్కడ యోహాను చెబుతున్న వ్యక్తులవలన మనం ఏమి తెలుసుకోగలం.

మనం 3 యోహాను పత్రిక చదవడం ద్వారా ప్రారంభిద్దాం:

> పెద్దనైన నేను సత్యమునుబట్టి ప్రేమించు ప్రియుడైన గాయునకు శుభమని చెప్పి వ్రాయునది.ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను. నీవు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నావు గనుక సహోదరులు వచ్చి నీ సత్యప్రవర్తననుగూర్చి సాక్ష్యము చెప్పగా విని బహుగా సంతోషించితిని. నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు.
>
> ప్రియుడా, వారు పరదేశులైనను సహోదరులుగా ఉన్నవారికి నీవు చేసినదెల్ల విశ్వాసికి తగినట్టుగా చేయుచున్నావు. వారు నీ ప్రేమనుగూర్చి సంఘము యెదుట సాక్ష్యమిచ్చిరి. వారు అన్యజనులవలన ఏమియు తీసికొనక ఆయన నామము నిమిత్తము బయలు దేరిరి గనుక దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును. మనము సత్యమునకు సహాయకులమవునట్టు అట్టివారికి ఉపకారముచేయ బద్ధులమైయున్నాము. నేను సంఘమునకు ఒక సంగతిని వ్రాసితిని. అయితే వారిలో ప్రధానత్వము కోరుచున్న దియొత్రెఫే మమ్మును అంగీకరించుటలేదు. వాడు మమ్మును గూర్చి చెడ్డమాటలు వదరుచు, అది చాలనట్టుగా, సహోదరులను తానే చేర్చుకొనక, వారిని చేర్చుకొన మనస్సుగలవారిని కూడ ఆటంకపరచుచు సంఘములోనుండి వారిని

> వెలివేయుచున్నాడు; అందుచేత నేను వచ్చినప్పుడు వాడు చేయుచున్న క్రియలను జ్ఞాపకము చేసికొందును. ప్రియుడా, చెడుకార్యమును కాక మంచికార్యము ననుసరించి నడుచుకొనుము. మేలుచేయువాడు దేవుని సంబంధి, కీడు చేయువాడు దేవుని చూచినవాడుకాడు. దేమేత్రియు అందరివలనను సత్యమువలనను మంచి సాక్ష్యము పొందినవాడు, మేముకూడ అతనికి సాక్ష్యమిచ్చుచున్నాము; మా సాక్ష్యము సత్యమైనదని నీ వెరుగుదువు.
>
> అనేక సంగతులు నీకు వ్రాయవలసియున్నది గాని సిరాతోను కలముతోను నీకు వ్రాయ నాకిష్టము లేదు; శీఘ్రముగా నిన్ను చూడ నిరీక్షించుచున్నాను; అప్పుడు ముఖాముఖిగా మాటలాడు కొనెదము. నీకు సమాధానము కలుగును గాక. మన స్నేహితులు నీకు వందనములు చెప్పుచున్నారు. నీ యొద్దనున్న స్నేహితులకు పేరు పేరు వరుసను వందనము చెప్పుము.

ఇద్దరు వ్యక్తులు తాండం అనే సైకిలు త్రొక్కడానికి ప్రయత్నం చేయుచున్నారు ("తాండం సైకిలు అనగా యిద్దరు ఒకేసారి తొక్కగల సైకిలు"). దగ్గరలోవున్న కొండ ఎక్కాలనుకుంటున్నారు. అలా ఎక్కాలంటే ఎంతో శ్రమతో వారు సైకిలు త్రొక్కటాన్ని గమనించండి. ఎలాగో ఒకలా పైకి చేరేసరికి ఎక్కడలేని అలసట వారికి కలిగింది, వారిలో ఒకడు యిలా అన్నాడు "హమ్మయ్యా! యిది ఎంత కష్టతరం, శ్రమతోకూడిన విషయం, అసలు మనం యిది సాధించగలమా లేదా అని నేను వెనుకంజ వేశాను." దానికి అవతలవాడు యిలా ప్రత్యుత్తరమిచ్చాడు, "ఔనులే, నేను గనుక బ్రేకులు గట్టిగా కంట్రోల్లో ఉంచనట్టయితే మనం క్రిందకు పడిపోయి ఉండేవాళ్ళమే సుమా!"

బహుశ ప్రభువు సంఘంలో సహోదరులు ఎంతోమంది సహాయకారులు ఉండి యుండ వచ్చు (పైకి పైకి వెళ్ళాలంటూ సైకిలును త్రొక్కెలాంటి క్రైస్తవులు) కొందరు ఆటంకస్తులు ఉంటారు (అంటే బ్రేకులువేస్తూ వెళ్ళేవారు). 3 యోహాను ద్వారా రెండు రకాల సంఘ సభ్యులను గురించిన వివరాలను పరిశీలిద్దాం.

## సంఘపు పనిలో సహకరించే క్రైస్తవులు

ప్రభువు యొక్క పరిచర్య ద్విగుణీకృతం చేయడానికి అనేక రకాల క్రైస్తవులను గురించి యోహాను తన పత్రికలో ప్రస్తావించినాడు.

### ప్రేమగల నాయకులు

ఈ పత్రిక వ్రాసిన రచయిత తాను ఒక "పెద్దనని" గుర్తింపు పొందుచున్నాడు: "అంటే ప్రియుడైన గాయునకు పెద్దనైన నేను" (3 యోహాను 1) అని వ్రాస్తున్నాడు. వాస్తవానికి అతడు అపొస్తులుడైన యోహాను అని నమ్మడానికి మంచి కారణాలున్నవి. ఈ పత్రికలో పేర్కొనబడిన మొట్టమొదటి క్రైస్తవుడు, అపొస్తలుడైన యోహానే, అతడే క్రీస్తునందున్న తన తోటి సహోదరునికి వ్రాస్తున్నాడు. యిక్కడ ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని మనం గమనించవచ్చు. ఒక సంఘము యొక్క పనిని సంపూర్తి చేయుటకు ప్రేమగల నాయకులు కావలసివున్నది.

ఈ పనిలో అతనికేమి సంబంధం? ఈ ప్రశ్నకు జవాబు కావాలంటే అసలు పనేమిటో తెలుసుకోడానికి దారి తీస్తుంది. సంచార సువార్తికులు లేక మిషనెరీలపట్ల యోహాను ఎంతో బాధ్యతతో చలించిపోతున్నాడు. వారు వారి వారి పరిచర్యను కొనసాగించడానికి వ్యక్తులు,

సంఘాల సహాయ సహకారాలెంతో అవసరమైయున్నది.[3] 3 యోహాను పత్రికలో గాయు అనే అతడు యిలాంటివారిని ఆహ్వానిస్తు సహాయ సహకారాలందిస్తున్నాడు; కాని దియొత్రెఫే అనేవాడు వారిని తోలివేస్తున్నాడు, ఈలాంటి పరిస్థితిని సరిచేయడానికి యోహాను ఏ పాత్ర వహించాడు? అతడు ఒక నాయకునిగా సంఘ వ్యవహారాలను నడిపించాడు, అనేకసార్లు బ్రతిమిలాడినాడు, అభినందించాడు, బోధించాడు, ప్రోత్సహించాడు మరియు సరిచేయడానికి – శిక్షణ యివ్వడానికి కొన్ని సూత్రాలను తెలియజేసినాడు (3 యోహాను 10). ఒక నాయకునిగా నిలబడి కార్యానిర్వహణ కొనసాగించాలని ఎంత బాధ్యతతో పని చేయిస్తాడు.

అతడు తన బాధ్యతా నిర్వాహణ ఎలా కొనసాగించుచున్నాడు? 3 యోహానులో తన నాయకత్వాన్ని నెరవేర్చడంలో ప్రాముఖ్యమైన విషయం ప్రేమ:

1. అతడు గాయును ప్రేమించినాడు (3 యోహాను 1).

2. గాయునకు ఏదో ఒక మంచి జరగాలనే ఉద్దేశంతో అతనియెడల ప్రేమ విస్తరించింది. అనగా గాయు ఆత్మ విషయంలో వర్ధిల్లినకొలది అన్ని విషయములలో వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని కోరుకుంటున్నాడు (3 యోహాను 2).

3. ఇతరుల ఆత్మీయ క్షేమాభివృద్ధి నిమిత్తం వారిపట్ల అతని ప్రేమ విస్తరించింది. తన వారు "సత్యములో నడుచుకొనుచున్నారు" (3 యోహాను 3; 4 వచనం చూడు) అనే విషయం అతన్ని అన్నిటికన్నా మిన్నగా సంతోషపరచియున్నది.

4. దియొత్రెఫే చేస్తున్న పాపాన్నిమటుకు యోహాను ప్రేమ తట్టుకోలేక పోయింది. యోహానుకు అతని మీద కోపం వచ్చిందంటే తాను వచ్చినప్పుడు అతనితో ఖచ్చితంగా వ్యవహరిస్తాను అని అంటున్నాడు (3 యోహాను 9, 10). అతడు తన నాయకత్వాన్ని, తన అధికారాన్ని ఎంతో తీవ్రంగా ఆలోచించాడు – తన కోసం కాదు, గాని సంఘం కోసం.

అందువల్ల, ఈ రోజున సంఘం పరిచర్య సంపూర్ణంగా నిర్వహించబడాలంటే, ఆత్మలు రక్షించబడాలంటే – సంఘక్షేమాభివృద్ధి చెందాలంటే సంఘానికి ప్రేమగల నాయకులు కావలసియున్నది. అటువంటి వారే వారి గురుతర బాధ్యతను ఎంతో బాధ్యతతో నిర్వహిస్తారు, సంఘ సభ్యులను "సత్యములో నడవాలని" ప్రోత్సహిస్తారు, మరియు వారి నమ్మకత్వాన్ని బట్టి వారినెంతో ప్రేమిస్తారు. ఎవరైతే దియొత్రెఫేలా ప్రవర్తిస్తారో వారిని గట్టిగా హెచ్చరించి క్రమపర్చడం కూడ చేస్తారు.

## సహకరించే పరిశుద్ధులు

3 యోహాను పత్రికలో ప్రస్తావించబడిన రెండవ క్రైస్తవుడు గాయు.[4] అతని గుణలక్షణా లను బట్టి చూస్తే ప్రభువు యొక్క పని, పరిచర్య నిర్వహించాలి అంటే అందుకు సహకరించే పరిశుద్ధులు ఎంతైనా అవసరమని మనం తెలుసుకోగలం.

ఈ సహోదరునితో యోహాను ఏమని చెప్పినాడో చూద్దాం: "ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను" (3 యోహాను 2).[5] నీవు నీ ఆత్మ అభివృద్ధి పొందుచున్న కొలది అన్ని విషయములలో అభివృద్ధి పొందునట్లు ఎవరైనా నీ కోసం ప్రార్థన చేయవలెనని కోరుటకు యిష్టపడుచున్నావా? కొన్ని సందర్భాల్లో అలా ప్రార్థించడమనేది ఒక వ్యక్తి పూర్తిగా నష్టపోయి ఉండాలి, రోగియై చావాలి అన్నట్లు ఉంటుంది. ఎందుచేతనంటే వారి ఆత్మలు పూర్తిగా దివాలా

తీశాయి మరియు వారి ఆత్మలు మరణ శయ్యపై ఉన్నాయి సుమా! ఇలాంటి స్థితికి మనం దిగజారకుండ, ఆత్మీయంగ ఆరోగ్యంగా ఉండడానికి మనం ప్రయాసపడదాం. అలాంటప్పుడు యోహాను గాయును గురించి చెప్పినట్లే అందరు మన గురించి చెబుతారు. అతని ఆత్మ ఆరోగ్యంగా ఉన్నది సుమా! ఈ ఆరోగ్యకరమైన ఆత్మీయ స్థితి యొక్క లక్షణా లేమిటి?

యోహాను మాటల ప్రకారం చూస్తే సద్గుణములుగల క్రైస్తవునికి గాయు ఒక ఋజువుగాయున్నాడని విశదమవుతుంది, ఆ లక్షణాలు ప్రేమ, దయ, ఓర్పు, మంచితనము. ఏదిఏమైనా గాయును గురించి యింకా కొన్ని వాస్తవాలను మనం తప్పక తెలుసుకునే అవకాశం ఉంది:

*ఒక గొప్ప వాస్తవమేమంటే అతని జీవితం సత్యముతో కూడిన జీవితమైయున్నది*: అతడు “సత్యమందు నడుచుచున్నాడని” చెబుతూ గాయు సత్యమందు నిలిచియున్నాడని అంటున్నాడు (3 యోహాను 3). యిక్కడ అర్థమేమంటే అతడు సత్యానికి విధేయత చూపుచున్నాడని. అతడు దేన్ని నమ్ముచున్నాడో దానికొరకే జీవిస్తున్నాడు. అదే అతని జీవిత విధానం.

*దీనికి తోడుగా, గాయు యొక్క జీవితం సేవా జీవితం (పరిచర్య).* ఇతడు యితరులకు ఎలా సహాయం చేస్తున్నాడో అనేదాన్ని గురించి యోహాను చెబుతున్న విధానాన్ని గమనించండి:

> ప్రియుడా, వారు పరదేశులైనను సహోదరులుగా ఉన్నవారికి నీవు చేసినదెల్ల విశ్వాసికి తగినట్టుగా చేయుచున్నావు. వారు నీ ప్రేమనుగూర్చి సంఘము ఎదుట సాక్ష్యమిచ్చిరి. వారు అన్యజనులవలన ఏమియు తీసికొనక ఆయన నామము నిమిత్తము బయలు దేరిరి గనుక దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును. మనము సత్యమునకు సహాయకుల మవునట్టు అట్టివారికి ఉపకారముచేయ బద్ధులమై యున్నాము (3 యోహాను 5–8).

5వ వచనంలో యితడు సహాయం చేస్తున్న సహోదరులెవరు? గాయు సహాయం చేసినవారెవరనగా ఒక స్థలంనుండి మరో స్థలానికి సంచారం చేస్తూ దేవుని వాక్యాన్ని ప్రకటించే సువార్తికులు. వీరు అపొస్తలుల యొక్క సూచనలను తూచ తప్పక పాటించెడివారు.

గాయు వారికేమి చేశాడు? వారికి అతడు సహాయం చేశాడు[6] – వారు పరాయివాళ్ళు, అతనికి పరిచయం లేని సహోదరులైనప్పటికిని సహాయం చేసినాడు. ఈ సంచార సువార్తికులు తన ప్రాంతానికి వచ్చినప్పుడు వారికతడు సహాయం చేశాడు. వారికతడు సహాయం చేయడంలో, అతడు *ఆతిథ్యమివ్వడంలో* అందవేసిన చెయ్యిగా నిలిచాడు. అంతేకాదు కేవలం సువార్త పక్ష్యంగా సువార్త కోసం అతడు వారికి ఆతిథ్యమిచ్చాడనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.[7]

గాయు తనవద్దకు వచ్చిన క్రైస్తవ సహోదరులను వారు వెళ్ళవలసిన దారిన వారిని పంపించడానికి ఎంతో సంతోషంతో ఉన్నాడు. ఇక్కడ “వారి దారిని వారిని పంపించడం” అంటే, వారి వారి ఖర్చులకు కూడ ముఖ్యంగా వారు వేరే స్థలానికి చేరుకునేవరకు కావలసిన ఆర్థిక సహాయం అందించి ఉండవచ్చని అర్థం చేసుకోవాలి.[8] అతను ఎంతో *ధారాళంగా* ఇచ్చే గుణం గలవాడు మరియు తనకున్న డబ్బును సువార్త పక్షంగా ఖర్చు పెట్టటానికి వెనుకంజ వేసేవాడుకాదని అర్థమవుతుంది.

ఇంకో విధంగా చెప్పాలంటే, అతడు తన ప్రేమను వారికి కనపర్చాడు. వారు కూడ వేరే సంఘాలలో అతని గూర్చి సాక్ష్యం యిచ్చారు (3 యోహాను 6). అతని ప్రేమ ఈ సందర్శకులకు

సహాయం చేయటంలో బహిరంగంగా కనబడింది. ఏ ప్రేమ అయినా బాహ్యంగా వ్యక్తం చేయనట్టయితే అది ప్రేమ అని అనబడదు. అతడు నిజంగా *ప్రేమగలవాడు.*

ఈ రోజు సంఘాల్లో యిలాంటి క్రైస్తవులు కావలసివున్నది. యిలాంటి శిష్యులు బయటకు వెళ్ళి బోధించి వాక్యాన్ని ప్రకటించి సంఘాలు కట్టడం ముఖ్యంగా ఎంతో కష్టతరమైన స్థలాల్లో లోకంలో పనిచేసే వారు కారు. దానికి మారుగా, ఈ పనివారులను ప్రోత్సహించి సహకరించి వ్యక్తిగతంగా వారి మనసులను సంతృప్తిపరచడం ఇలాంటి వారి బాధ్యత. ఇలాంటి వారు యితర విధంగా సహకరించేవారు అనగా గాయి అనే అతను తన గృహాన్ని వారికొరకు ఎల్లప్పుడు తెరచివుంచేవాడు. ఈ రోజున సంఘానికి కూడ ఈ విధంగా అతిథ్యం ఇచ్చేవారు, ధారాళంగా ఆర్థిక సహాయం చేసేవారు అన్నిటియందు ప్రేమతో సహకరించేవారు. నేడు మన సంఘాలకు కావలసివుంది.

**తమను తాము త్యాగం చేసుకొన్న సైనికులు**

*సువార్తికులు.* మూడవదిగా, ఈ పత్రిక కొందరు బోధకులను లేక మిషనెరీలను అక్కడ ఉన్నారంటూ వ్యక్తం చేస్తుంది. దీని ద్వారా సంఘ పరిచర్య కొనసాగడానికి కొందరు త్యాగపూరితులైన సైనికులు కూడ అవసరమని తెలుసుకోగలం. అందుకు యోహాను యిలా అంటున్నాడు, "వారు అన్యజనులవలన ఏమియు తీసికొనక ఆయన నామము నిమిత్తము బయలు దేరిరి గనుక దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును. మనము సత్యమునకు సహాయకుల మవునట్టు అట్టివారికి ఉపకారముచేయ బద్ధులమైయున్నాము" (3 యోహాను 7, 8).

ఈ వ్యక్తులద్వారా మనం ఏమి నేర్చుకొంటున్నాము?

(1) వారికి సహాయం చేసి వారిపట్ల ఎంతో కృతజ్ఞత భావంతో వారిని జ్ఞాపకం చేసుకుంటున్నారు. వారు చేసిన సహాయాన్నిబట్టి వారిని ఎంతో కొనియాడుతున్నారు. యోహాను గాయుతో యిలా అన్నాడు, "వారు నీ ప్రేమను గూర్చి సంఘము యెదుట సాక్ష్యమిచ్చిరి" (3 యోహాను 6).

(2) వారి ఏకైక ఉద్దేశం దేవునికి సేవ చేయడమే; ఆ "నామం" నిమిత్తమై వారు బయటకు వెళ్ళారు (3 యోహాను 7).

(3) ప్రభువు కోసం త్యాగాలు చేయటానికి యిష్టపడ్డారు; "వారు అన్యజనులవలన ఏమియు తీసుకోమని నిశ్చయించుకున్నారు" (3 యోహాను 7).

క్రీస్తు యోధులు ఆర్థిక సంబంధమైన త్యాగాలు ఎన్నో చేశారు. యిలా చేయడానికి వారికి ఎంతో విశ్వాసం కావలసి వచ్చింది. వాస్తవానికి వారికి పలాన దగ్గర నుండి సహాయం వస్తుంది అన్న గ్యారంటీ లేదు. తాము వెళ్ళిన దగ్గర ప్రతి చోట సహోదరులు తమకు ఎలాంటి ఆతిథ్యం అందిస్తారో అందించరో అన్నది వారికి స్పష్టంగా తెలియదు దానికి తోడు అవిశ్వాసుల[9] దగ్గర వారు ఏమియు తీసుకోమని నిశ్చయించుకొనివున్నారు కాబట్టి, నాకై నేను యిలాంటి పరిస్థితులల్లో సేవకు ముందుకు వెళ్ళానన్న నమ్మకం నాకైతే లేదు. తరచుగా యిలాంటి సమర్పణాయుతమైన దేవుని సేవ చేయడానికి ఆర్థికపరమైన త్యాగాలు కావలసివున్నది (అంటే యిది కేవలం బోధకులకు మిషనరీలకు మాత్రమే కాదు).

ఏదెలావున్న, ఈ మనుష్యులు ప్రభువు రాజ్య వ్యాప్తి నిమిత్తమే మంచి ఉద్దేశంతో పని చేస్తున్నారని మనం గ్రహించవచ్చు. వారు "ముందు వరుసలో నిలిచి పోరాడే సైనికుల్లావున్నారు." దేవుని సైన్యంగా నిలిచి పోరాడుచున్నారు. ఆ రాజ్య వ్యాప్తి నిమిత్తమై వారి జీవితాలనే సమర్పించుకొని పోరాడుతున్నారు. ఈలాంటి వ్యక్తులు ఈ రోజు మన సంఘాల్లో తప్పక ఉండాలి: బోధకులు, మిషనరీలు కావాలి. వారి జీవితాల్లో ప్రాముఖ్యమైన లక్ష్యం – దేవుని వాక్కు ప్రకటించడమే. అందరూ ఆ పనినే చేయాలని కాదు, కాని కొందరు దేవుని పిలుపుకు విధేయులై సువార్తను ప్రకటించడానికి వారి జీవితాన్నే సమర్పించుకునేవారైయుండాలి.

క్రైస్తవులు గనుక యిలాంటి పనిలో నిమగ్నమైయున్నప్పుడు వారి కృషికి విలువకట్టి ప్రోత్సహించాలి. వారికి సహాయ సహకారాలందించాలి. వారు చేస్తున్న సువార్త పనిని నిర్విఘ్నంగా కొనసాగించడానికి వారికి ఎలాంటి ఆటంకం కలిగించరాదు. ఈ సహోదరులకు తప్పక సహకరించి, ప్రోత్సహించాలని యోహాను గాయును ప్రోత్సహించుచున్నాడు.

1. ఈ సువార్తికులను వారి ప్రయాణంలో మునుముందుకు సాగడానికి వారిని "దేవునికి తగినట్టుగా" సాగనంపి వారియెడల యుక్తంగా నడుచుకోవాలి (3 యోహాను 6). ఈ మాటలు ప్రోత్సాహకులు వారి మిషనరీలకు ఎంతో కొంత యిచ్చివేద్దాం అన్న తలంపు కలిగియుండాలన్నట్లు ప్రోత్సహిస్తుందా, వారుచేసే కష్టమైన పనిని మరీ అంత చిన్న చూపు చూడమని చెబుతుందా?

2. "వారు అన్యజనులవలన ఏమియు తీసికొనకుండ" (3 యోహాను 7) వెళ్ళుతున్నారు. ఆ విషయం మీరు గ్రహించండి, సహకరించండి అంటూ వారిని యోహాను ప్రోత్సహిస్తున్నాడు. అందువల్ల "అట్టివారికి ఉపకారముచేయ బద్ధులమైయున్నాము" (3 యోహాను 8); అలా అంటూ మన విరాళాలు, సమర్పణాయుత సహకారానికి వారు అర్హులు సుమా! అంటు ప్రోత్సహిస్తున్నాడు.

3. దీనితో మరో మాట చేర్చుచున్నాడు, ఈ పనివారికి మీరు మీ సహకారం అందించినందువలన మీరు "మనము సత్యమునకు సహాయకులమవునట్టు" (3 యోహాను 8)[10] అంటున్నాడు. ఇంకోమాటలో చెప్పాలంటే, వారి పనిలో మనం పాలుపొంపులు కలిగియున్నందున, వారేం సాధించారో మనం కూడ అదే సాధించినట్లే.

11వ వచనం గురించిన భావంతో వ్యాఖ్యాన కర్తలు ఏకీభవిస్తున్నారు. "ఇక్కడ కీడు" అనేది దియొత్రేఫేని సూచిస్తుంది, మరియు ఏదైతే "మంచి" అనియున్నదో అది దేమేత్రిదని సూచిస్తుంది. చివరిగా ఈ వచనంలో సంక్షిప్తంగా చెప్పేదేమంటే, "మీరు దియొత్రేఫేవలె ఉండవద్దుగాని; దేమేత్రివలె, అనగా నేను ప్రస్తుతం వివరిస్తున్న అతనివలెవుండండి."[11]

*దేమేత్రియు.* సంపూర్ణ సేవా వ్యక్తులు యిక్కడ యోహాను వివరిస్తున్నవారిలో దేమేత్రి ఒకరు: "దేమేత్రియు అందరివలనను సత్యమువలనను మంచి సాక్ష్యము పొందినవాడు, మేముకూడ అతనికి సాక్ష్యమిచ్చుచున్నాము; మా సాక్ష్యము సత్యమైనదని నీ వెరుగుదువు" (3 యోహాను 12).

దేమేత్రియు ఎవరు? యిక్కడ యోహాను తన పత్రికలో అతని గురించి యిచ్చిన వివరాలు తప్ప మనకేమి తెలియదు. యోహాను యొక్క ఉత్తరాన్ని తీసుకొని లేక చేరవేసిన వ్యక్తి అని మాత్రం మనం ఊహించగలం అంతే. బహుశ యోహాను వివరిస్తు యిస్తున్న పని వారల జాబితాలో యితడు ఒకడైయుంటాడు.

అతని యొక్క లక్షణాలను మనం గ్రహించగల్గెలా అతనికి మంచి సాక్ష్యం ఉంది: "అందరూ" అతని యొక్క విశ్వాసమును గూర్చి సాక్ష్యమిస్తున్నారు; "సత్యం తనకైతాను" అతని పనిని గురించి సాక్ష్యమిస్తుంది. సత్యమునుసరించి అతడు నడుస్తున్నాడు అని చెప్తుతుంది, అతని మంచి గుణలక్షణాలు, ప్రవర్తన గురించి యోహాను కూడ చెబుతున్నాడు. ప్రతి క్రైస్తవుడు ఆ విధంగా జీవించడానికి శ్రమించాలి. ఎందుకంటె, అతని గురించి లేక ఆమె గురించి కాని అలాంటి సంగతులనే అందరూ చెప్పుకొనునట్లు జరగాలి.

## సంఘ పరిచర్యను ఆటంకపరచే క్రైస్తవులు

దియొత్రెఫే గురించి ఈ పత్రిక ప్రస్తావించుచున్నప్పుడు రెండవ రకమైన క్రైస్తవ వ్యక్తిని గురించి తెల్పుచున్నది – వారు ఎలాంటివారంటే, సంఘ పరిచర్యను ఆటంకపరుస్తుంటారు, అంటే సంఘపు పనిని పూర్తిచేయనివ్వకుండ అడ్డుకునేవారు.

### దియొత్రెఫే చేసిన పనేంటి

అతను అంతగా చేయరాని ఏ తప్పు చేశాడు. అతడు సమర్పణాయుతమైన సైనికులను చేర్చుకోవడం లేదు: "సహోదరులను తానే చేర్చుకొనక" (3 యోహాను 10). దానికితోడు, ఎవరైనా వారిని ఆహ్వానించేవారిని సైతం ఆటంకపర్చుచున్నాడు. అలా ఎవరైనా చేస్తే వారిని సంఘంనుండి గెంటేస్తున్నాడు. సహవాసానికి కూడ రాకుండ చేస్తున్నాడు.

అపొస్తలుడైన యోహాను యొక్క అధికారమును అంగీకరించుటకు నిరాకరించాడు. దియొత్రెఫే ఏ సంఘానికైతే నాయకత్వం వహిస్తున్నాడో ఆ సంఘానికి అపొస్తలుడైన యోహాను ఉత్తరం రాస్తే దానికి కూడ అతడు విధేయుడు కాలేదు (3 యోహాను 9ఎ), అసలు యోహాను అధికారాన్నే శంకించాడు. ఆ ఉత్తరం, 1 లేక 2 యోహాను అన్న విషయం ఎలాంటి స్పష్టత లేదు. బహుశ అది సంచార సువార్తికులను సహకరించవలసిందిగా ప్రోత్సాహపర్చుచున్న ఉత్తరం అయ్యుండవచ్చు,[12] దియొత్రెఫేను గురించి యోహాను ఏమని వ్రాస్తున్నాడు, "అయితే వారిలో ప్రధానత్వము కోరుచున్న దియొత్రెఫే మమ్మును అంగీకరించుటలేదు. వాడు మమ్మును గూర్చి చెడ్డమాటలు వదరుచు ..." (3 యోహాను 9, 10). బహుశ అది సువార్తను గూర్చిన అతని అవగాహన అయ్యుంటుంది. యోహాను బోధించిన బోధలోని కొన్నింటిని యితడు వ్యతిరేకించియుంటాడు, బహుశ ఒక ప్రాముఖ్యమైన సత్యాన్ని అతడు నమ్మకపోయి ఉంటాడు. బహుశ అతడొక అబద్ధ బోధకుడైయుంటాడు.[13] ఏదైతేనేం అతడు యోహాను అధికారానికి శిరసావహించలేదు.

### దియొత్రెఫే ఇదంతా ఎందుకు చేశాడు

ఈ సంచార సువార్తికులను దియొత్రెఫే ఎందుకు ఆహ్వానించలేదు, చేర్చుకోలేదు, మరియు యోహాను అధికారాన్ని ఎందుకు ఒప్పుకోలేదు? యోహాను యిలా వివరిస్తున్నాడు: "వారిలో ప్రధానత్వము కోరుచున్నాడు" (3 యోహాను 9బి). (ఇక్కడ KJV ఏమని ప్రచురిస్తుందంటే "అతడు అందరిలో మొదటివానిగా ఉండాలని కోరుకున్నాడు" అని ఉంది.) దియొత్రెఫే, అతడొక సొంత సామ్రాజ్యాన్ని కట్టుకొనేటటువంటివాడు.[14] యిక స్థానిక సంఘమే ఆయనకొక సామ్రాజ్యము. అందువల్ల యోహానుగాని, అపొస్తలులుగాని, సంచార

సువార్తికులుగాని తనలా యింకెవరైనా అతనితో జోక్యం చేసుకోవడం ససేమిరా అతనికిష్టం లేదు. ఎవరైనా సరే తన విధానాన్ని తనకున్న అధికారం మీద పెత్తనం చెలాయించడం అతనికి నచ్చనే నచ్చదు సుమా.

ఈ రోజుల్లో కూడ అలాంటి వ్యక్తులున్నారా? ఎందుకు లేరు, ఉన్నారండోయ్ – నేను చూచాను కూడ. వాళ్ళ సొంత సామ్రాజ్యం అంటు ఒకటి ఏర్పాటు చేసుకునేవారు. అందరిలో నేనే ఫస్ట్ ఉండాలని విర్రవిగేవారు ఉన్నారు. వారి ప్రాముఖ్యమైన ఉద్దేశం సంఘానికి పరిచర్య చేయడం కాదు గాని సంఘాన్ని పరిపాలించడం. ఇది సాధించడంలో, నెరవేర్చుకోవడంలో సంఘంలో సభ్యులు ఎవరు కూడ అతనితో జోక్యం చేసుకోకూడదు లేదా బోధకులు గాని బైట మిషనరీలుగాని ఎవరూ అడ్డురాకూడదు.

ఏదైతేనేం సంఘంలోని అనేక సమస్యలు కేవలం "దియొత్రెఫేగారి పాప భూయిష్టమైన విధానానికే కారణం" – "మొదటిగా" ప్రథముడుగా ఉండాలి అంటూ అతడు కోరుకోవడం అసలైన కారణం. సంఘంలోని అనేక సమస్యల్లో ఒకటి ఎవరి అధికారులు, ఎవరి ఆధీనం. అధికారి ఎవరన్నదే సంఘ సమస్య. ఈ దియొత్రెఫేలో ఉన్న ఈ స్వభావం కొద్దో గొప్ప మనందరిలో ఉంది సుమా! ఎప్పుడూ అన్నింటిలో ప్రథములుగా ఉండాలనేది మానవ నైజం – ఒకవేళ అదే మన ఆశ, ఆరాటం అయివుంటే యిక మన సంఘాల్లో పోట్లాడు కోవలసిందే. కాని మనం అంతా యేసు యొక్క మాదిరిని అనుసరించవలసియున్నది. అయనేమన్నాడంటే,

> మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల, వాడు అందరికి దాసుడై యుండవలెను. మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను (మార్కు 10:44, 45).

మన ఉద్దేశం సేవకులుగా ఉండడానికి బదులుగా నాయకులుగా "ప్రథములుగా" ఉండడమే అయ్యుంటే యిక సంఘపు పని కుంటుబడిపోతుంది. ఈ ప్రాముఖ్యమైన ఒక విషయం మనం జ్ఞాపకం చేసుకోవాలి: "ఒకడు ఎవనికి గణత చెందుతుందో అని చింతించకుండ మంచి చేసినప్పుడు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది."

### సంఘపు పనిని ఆటంకపరచే యితరులు

సంఘంలో అనేక అవరోదాలు ఆటంకాలకు కారకులు కొందరు యితర క్రైస్తవులు కూడ ఉన్నారు:

(1) అబద్ధ బోధలు బోధించే బోధకులు, సువార్తను ఉన్నదున్నట్టుగా బోధించక, సంఘాన్ని తప్పుత్రోవ పట్టిస్తుంటారు.

(2) పాపంలో కొనసాగుతూ సంఘానికి చెడ్డ పేరు తెస్తుంటారు.

(3) కొందరు సంఘానికి చెల్లించవలసినది చెల్లించక సంఘంలో వారు గైరుహాజరవడం సంఘ సహవాసంలో కలసిపోక దూరంగావుంటూ వారి సమయాన్ని, వారి ధనాన్ని, వారుకున్న వరాలను సైతం సంఘ పరిచర్యలో వాడకుండ ఉంటూ – సంఘ ఎదుగుదలకు ఆటంకకరంగా ఉంటారు.

(4) పెద్దల నాయకత్వాన్ని అనుసరించనివారు సంఘానికి చెరుపుచేసే వారవుతారు.

కొన్ని కొన్నిసార్లు సంఘానికున్న సమస్య సామర్థ్యం లేని నాయకులవల్ల కాదు గాని; "వారిని అనుసరించేవారు" సరిగ్గా అనుసరించకపోవడంవల్ల మాత్రమే సుమా.

(5) విమర్శలు చేస్తు సంఘంలో అభిప్రాయ బేధాలు కలహాలు కలిగించేవారు సంఘం యొక్క కార్య నిర్వహణను, సాధించవలసిన గొప్ప కార్యాలను సాధించకుండ అడ్డుకుంటారు.

(6) సంఘ అభివృద్ధికి సహకరించే ప్రతి దానిని వ్యతిరేకించువారు సంఘము యొక్క ఎదుగుదలను అడ్డగిస్తున్నారు. అదంతా ఎలావుంటుంది అంటే ఒక వ్యక్తి "అయ్యో! నేను గత ఏబై ఏళ్ళగా ఈ సంఘ సభ్యుణ్ణే, ఈ సంఘంలో అప్పటినుండి ఎన్నెన్నో మార్పులు జరిగాయి, సరే ఏదిఏమైనా నేను మాత్రం అందరికి వ్యతిరేకినే ఎవరన్నా నాకు పడదు" అంటూ చెప్పినట్లుంది.

## ముగింపు

నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు, ఓక్లహోమాలోని మూర్ అనే ప్రాంతంలో జూనియర్ ఫుట్‌బాల్ టీంలో ఆట ఆడేవాణ్ణి. అప్పుడు జాక్ ఫ్రాస్ట్ అనే అతను కోచ్‌గా ఉండేవాడు. ఆయన మహా కోపిష్టి. ఒక రోజు మేము ఆట ప్రాక్టీసు చేస్తున్నప్పుడు నేను బంతిని కాయవలసివచ్చింది. కాని ఆట ఆడేటప్పుడు నేను పొరపాటు చేశాను. నాకెదురుగా బంతిని కాపాడుకుంటూ వస్తున్న వ్యక్తికి నేను ఎదురు తగిలి అతణ్ణి క్రిందపడవేశాను. "రోపర్ నీకు అడ్డగించడం చేతకాకపోతే దారికడ్డం మాత్రం నిలబడవద్దు" అంటూ కోచ్ ఫ్రాస్ట్ పెద్దగా అరిచాడు.

అతడలా తిట్టడం అనేది కూడ, సంఘపు పనికి అడ్డం తగిలేవారికి ఈ రోజుల్లో కూడ ఒక మంచి హెచ్చరిక అని చెప్పవచ్చు. అలాంటివారితో మనం కూడ యిలా చెప్పవచ్చు, "నీకు గనుక సంఘపు కార్య నిర్వహణ నిర్విరామంగా జరగకుండ ఏదైనా అడ్డు అవరోధం జరుగుతుంటే దాన్ని గనుక నీవు అడ్డు రాకుండ ఉండేటట్లు నీవు సహాయం చేయుము లేదా దూరంగానైనా యుండుము" అని మనం చెప్పవచ్చు. సంఘం యొక్క పని నిరాటంకముగా చేయగల్గినంత వారు చేసేలా మనం చూడాలేగాని, అడ్డంకుగా నిలువకూడదు. దేన్ని సాధించాడాన్ని సంఘం ఉద్దేశించిందో దాన్ని చక్కగా నిర్వహించునట్లు మనం సహకరించాలే గాని అడ్డు రాకూడదు.

నీవెవరివి, నీ పాత్ర ఏమిటి? నీవు ఎంతో ప్రేమతోకూడిన నాయకునివా, లేదా సహకరించే పరిశుద్ధునివా లేదా సమర్పణయుతమైన సైనికునివా? అంతేగాక దానికి బదులు దియొత్రెఫే వలెవున్నావా? దియొత్రెఫే సంఘపు అభివృద్ధిని అడ్డుకున్నవాడు. ఏదో ఒక విధంగా సంఘపు పనిని చెడగొట్టాలనేదే అతని దురుద్దేశం. నీవు కూడ సంఘం యొక్క పనిని ఆటంకపరిచేవారిలో ఒకడివా లేక సహకరించేవారిలో ఒకడివా, సంఘాన్ని కట్టడంలో పని కల్గియున్నావా, లేక కూలద్రోసే వారిలో ఒకడుగా యున్నావా? సంఘపు పనిలో నీ యొక్క పూర్తి సహకారమందిస్తున్నావా, లేక వ్యతిరేకిస్తున్నావా? బాగా ఆలోచించుము.

నీ పాపపు జీవితంవల్ల సంఘం అభివృద్ధి కాకుండ అడ్డంకుగా నిలిచావా జాగ్రత్త, ఆ విషయం యిప్పుడే సరిచేసుకో.

## సూచనలు

[1]"ఆ కాలంలోనే వ్రాసిన యితర పత్రికలులాంటిదే యిది. ఆ రోజుల్లో గ్రీకు – రోమా సామ్రాజ్యంలో ఉత్తరాలు వ్రాసే విధానంలోనే, మూడవ పత్రిక ఒక వ్యక్తినుండి మరొకనికి వ్రాసినట్టుగా, రెండవ పత్రికకంటె సమీపంగా ఉంది" అని F. F. Bruce అన్నాడు. (F. F. Bruce, *The Epistles of John: Introduction, Exposition and Notes* (N.p.: Pickering & Inglis, 1970; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986], 146.) మొదటి శతాబ్దములో వ్రాసిన ఉత్తరాలకంటె ఈ పత్రికలు పెద్దవిగానే ఉన్నాయి. (D. A. Carson, Douglas J. Moo, and Leon Morris, *An Introduction to the New Testament* [Grand Rapids, Mich.: Zondervan, 1992], 232.) [2]ప్రాముఖ్యంగా ఈ పత్రిక సంఘం గురించి ఒక లోతైన అవగాహన అందిస్తుంది. అపొస్తలుడైన యోహాను పనిచేసిన ప్రాంతమిదే. [3]ఈ విధానం మిషనరీస్‌ను స్థానిక సంఘం ఎంపిక చేసుకొని పంపించునప్పుడు వారి తొలి ప్రయాణంలో సహాయపడుటకు ఉపయోగించేవారు. స్థానిక సంఘాలు వీరిని ఆహ్వానించి, చేర్చుకొని ఆతిథ్యం యిచ్చేవారు. (Bruce, 149; J. W. Roberts, *The Letters of John,* The Living Word Commentary [Austin, Tex. R. B. Sweet Co., 1968], 175.) [4]గాయును తన "పిల్లలలో" చేర్చుకొనినందున, యోహాను అతనిని మార్చియుండవచ్చు. (Roberts, 173.) "యోహాను యొక్క తండ్రి ప్రేమను అక్కరను కలిగిన తోటి విశ్వాసులలో గాయు ఒకడై ఉండవచ్చు" (Bruce, 149). క్రొత్త నిబంధనలో ముగ్గురు గాయులను గురించి ప్రస్తావించబడింది (అపొస్తలుల కార్యములు 19:29; అపొస్తలుల కార్యములు 20:4; రోమీయులకు 16:23), అయితే వీరిలో ఎవరిలోను ఈ గాయును పోల్చలేము. రోమా ప్రపంచంలో గాయు అనే పేరు సర్వసామాన్యమైనది. (Bruce, 147.) [5]"గాయు ఆత్మ సంబంధమైన విషయాలలో క్షేమంగా ఉన్నాడని, యితర విషయాలలో కూడ అతడు క్షేమంగా, సౌఖ్యంగా ఉండాలని యోహాను నిరీక్షణను వెళ్ళం చేశాడని" J. W. Roberts ఈ వచనమును గురించి అన్నాడు. (Roberts, 172.) [6]"సహోదరులకు పరిచర్య చేయుట, అందులో పరదేశులకు చేయడం విశ్వాసమును కనపరుస్తుంది" అని RSV 5వ వచనమును తర్జుమా చేసింది. [7]క్రైస్తవులు అతిథి సత్కారులుగా ఉండాలని క్రొత్త నిబంధన నొక్కి చెప్పుతుంది. రోమీయులకు 12:13; హెబ్రీయులకు 13:2బి; 1 పేతురు 4:9; 1 తిమోతి 3:2–3; తీతు 1:8; 1 తిమోతి 5:10 చూడు. [8]"పంపు" అనే మాట సహాయము చేయుట లేక మార్గములో ఆదుకొనుటను సూచిస్తుంది. పోల్చు – అపొస్తలుల కార్యములు 15:3; రోమీయులకు 15:24; 1 కొరింథీయులకు 16:6, 11; 2 కొరింథీయులకు 1:16. (Roberts, 175.) [9]పౌలు పద్ధతితో ఈ సూత్రం ఏకీభవిస్తుంది అని Roberts సూచించాడు. చూడు అపొస్తలుల కార్యములు 18:3; 20:34; 1 కొరింథీయులకు 9:6–18; 2 కొరింథీయులకు 11:7–11; ఫిలిప్పీయులకు 4:14–19; 1 థెస్సలొనీకయులకు 2:9. (Ibid., 175-76.) పోల్చు మత్తయి 10:9–15. [10]" 'జత పనివాడు' అనే పదాన్ని, సువార్త ప్రయాణములో తనతో కూడ ఉండి పనిచేసినవారిని గురించి వివరించుటకు పౌలు ఉపయోగించాడు (రోమీయులకు 16:3, 9; ఫిలిప్పీయులకు 2:25; 4:3) (Mike Vestal, "A Greeting and a Commendation," *Denton Lectures* [1987], 283). చూడు రోమీయులకు 16:9, 21; ఫిలేమోను 23–24. సువార్తికుల సువార్త పనిలో సహకరించువారు సువార్తికుని పని యొక్క ఫలితములో పాలుపొంపులు పొందుదురు (ఫిలిప్పీ 1:3; 4:10–18) రోమీయులకు 10:15ఎలో, "ప్రకటించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు?" అని పౌలు నొక్కి చెప్పుట ద్వారా సువార్తికులకు మిషనరీలకు సహాయం చేయాలి అని తెలుపుతున్నాడు.

[11]Based on Bruce, 154. [12]Roberts, 177. [13]Roberts అంటాడు "దియొత్రెఫే యోహానుచే పంపబడినవారి సిద్ధాంతపరమైన కారణాలుబట్టి, అబద్ధ బోధకుల పక్షమున ఉన్నందున వెతిరేకించియుండవచ్చునని (1 యోహాను 2:18ff.; 4:1ff.)" (Ibid.). [14]అతడు "దేవుని ప్రజలపై ప్రభువులైనట్టుగా ఉండువారిని పేతురు కండించాడు (1 పేతుర 5:3)" అనే బైబిలు పదప్రయోగం (W. Dan Carter, "A Rebuke and a Compliment," *Denton Lectures* [1987], 290.) [15]యిది ఒక వ్యాధిని సూచించు చిహ్నములను సూచిస్తుంది.